50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No. H. NL 18.

ఏడు ప్రతి 50 పైసలు

శుక్రవారం 8-6-1979

జెరాక్స్ (ఫోటోస్టైట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 840
Rtn. డి. సి. హరిబాబు
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కులిస్టులు,
ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు,
రేడియో డయాగ్రాములకు కాపీలు
తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 50 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 22

[illegible]
కమ్ములు, బండివట్టాలు, అంగ్లేస్లు
మరియు రీలలు, పైపులు, బోల్టు
వంపులు, పారలు, వలుగులు వగైరా
రాలకు వచ్చేయుండి.

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
(బంధరోడ్డు - సిమ్లా హోటల్ వద్ద)
నెల్లూరు-3 ఫోన్ : 2017



## రాష్ట్రపతికి స్వాగతం ... సుస్వాగతం!

# సంజీవరెడ్డిగారూ! మీవల్లనే రైతుకు సాయంజరగాలి!

డాక్టర్ నీలం సంజీవరెడ్డిగారూ!

మీరు నెల్లూరుకు ఎన్నోసార్లు వచ్చారు. ఒక్కసారికాదు. ఒక్క హోదాలోకాదు; మీరు ఎన్ని పదవులు అధిష్ఠించారో, ఆ అన్ని హోదాలలోనూ మీరు సింహపురీయులను ఆప్యాయంగా పలకరించకుండా పోలేదు. రాష్ట్రంలోకాని, దేశంలోకానిమీరు అలంకరించని ఉన్నతపదవి ఏముంది? రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షత నెరపిన పదేళ్లలోనే అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షులు కాగలిగారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మామూలు మంత్రిత్వం చేసిన పదేళ్లకే విశాలాంధ్ర ముఖ్యమంత్రిత్వాన్ని చేపట్టారు. ఆవేశపరులైన పార్టీ రాజకీయవేత్త మీరు; అయినా లోగడ లోక్‌సభ స్పీకరుగాను, ప్రస్తుతం రాష్ట్రపతిగాను మీరు పార్టీరహితులుగా, సర్వప్రియులుగా, విశాలహృదయులుగా పేరు పొందగలిగారు. పదవికి అనుగుణంగా ఎదగగలిగిన, వ్యవహరించగలిగిన ప్రతిభావంతులుమీరు. రాష్ట్రపతిగామాత్రం మీరు మొట్టమొదటగా నెల్లూరు వస్తున్నారు. మామూలు సమయంలో రావడంలేదు; దేశాధినేతగా తుఫాను బీభత్సంలో కష్టనష్టాలకు గురియైన మీ ప్రజలను పరామర్శించడానికి, ఆదుకోవడానికి వస్తున్నారు. మీరు మొదట నుండి ప్రజలమనిషి; ప్రజల కష్టసుఖాలు పాలుపంచుకున్నవారు; అందువల్లనే ఆపత్సమయంలో ప్రజల మధ్యకు వస్తున్నారు. అటువంటి మీకు నెల్లూరుజిల్లా ప్రజలు, సింహపురీయులు స్వాగతం చెప్తున్నారు. నిండు హృదయంతో సుస్వాగతం పలుకుతున్నారు.

నెల్లూరుతో మీ అనుబంధం ఈనాటిది కాదు; పదవితోనో, పలుకుబడితోనో ముడిబడిందికాదు. అది ఆత్మీయంగా ఏర్పడిన స్నేహసంబంధం. మీకు నెల్లూరుకు ఆ స్నేహవారధి నిర్మించినవారు స్వర్గీయ మా ఏ. సి. మీ ద్వారా ఆయన మాకు ఎన్ని సౌకర్యాలు కల్పించారు! ఎంత అభివృద్ధిని సాధించారు! ముఖ్యమంత్రిగా మీరు మంజూరుచేసి, పునాదిరాయి వేసినమంచినీటి పథకాన్ని మేము నేడుఅనుభవిస్తున్నాము. కాలేజి విద్యార్థినులకు మీరు ప్రసాదించిన దివ్యసుందరభవనం మా నగరానికి ఒక కోటగా వెలుగొందుతున్నది. విశాలమైన, గంభీరమైన పెద్దాస్పత్రి భవనాన్ని చూచినప్పుడల్లా రోగులు సుబ్బారెడ్డిగారితోబాటు మిమ్మల స్మరణకు వస్తుంటారు. ఈ విధంగా చెప్పుకుంటూపోతే మీవల్ల సింహపురి పొందిన సౌకర్యాలు, సంపదలు అసంఖ్యాకం!

నెల్లూరు వేదిక నుండే 'పెద్దవారిజిల్లా కత్తిరిస్తాం' అని మీరు ప్రేల్చిన పెల్లుబొబ్బ మోత మా చెవుల్లో ఈనాటికీ ప్రతిధ్వనిస్తూనేవుంది. మద్యనిషేధాన్ని ఉల్లంఘించిన వారిని కాల్చడానికికూడా వెనుదీయమని బహిరంగసభలో హెచ్చరించగలిగిన మీ

—కొరవ 7 వ పేజీలో

PHONE : 1843

M.B.,B.S

ENTRANCE

2nd BATCH

CLASSES : 14-6-79

RAJU tutorials

H. O. Chakali Street NELLORE

Branch Opp. Fish Market NELLORE

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్
నెల్లూరు

గమనించండి

మా ఖాతాదారుల సౌకర్యార్థం కాపువీధినుండి,
ఆవాలవీధి సోమిశెట్టికోశయ్య మార్కెట్ 1 వ ఫ్లోరుకు
జూన్ 11 తేది సోమవారం నుండి
మార్చబడుచున్నది,
మరియు
సేఫ్ డిపాజిట్ లాకర్లు
సౌకర్యముకూడా ఏర్పాటు చేయబడినది.
ఇంతవరకు మమ్ము
అభిమానించి ప్రోత్సహించిన మా ఖాతాదారులందరికు
ధన్యవాదములు తెలుపుచూ
మున్ముందుకూడా మీ సహకారము లభించగలదని
ఆశించుచున్నాము.

టి. ఎం. వివేకానందన్ బ్రాంచి మేనేజరు
కె. వి. రాఘవాచారి చైర్మన్



# ప్రధానే రాష్ట్రప్రభుత్వాన్ని ప్రశంసించాడు_

నెల్లూరు సభలో ప్రధాని మొరార్జీ ఉపన్యసిస్తున్నారు. ప్రక్కనవున్నవారు రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి.

# ఇక జనతా ఆందోళనలో అర్థం ఏమిటి?

సరిగ్గా ఇరవయ్యేళ్ళతర్వాత ప్రధాన మంత్రి నెల్లూరువచ్చిపోయారు. అప్పుడు 1958 అక్టోబరులో. ప్రధాని జవహర్ లాల్‌నెహ్రూ; ఇప్పుడు_1979 జూన్‌లో. ప్రధాని మొరార్జీదేశాయి.

4వేది ఉదయం 9_25 గంటలకు హెలికాప్టర్ దగ్గమిట్ట పోలీస్ మైదానంలో వాలింది. ఆ వాలడానికి ఎన్ని ఏర్పాట్లు, ఎంత ఆర్భాటమనుకున్నారు? వారంరోజుల ముందునుంచి ఆ ప్రాంత గస్తీపర్లందరికీ ఆ దిశల వేరేపనిలేదన్నట్లుండింది. బ్రహ్మాండమైన వేదిక కట్టారు. జనానికి తరగతులవారీగా ఏర్పాట్లుచేశారు. రెండు రోజుల ముందునుంచి మైకులు గియికులు ఏర్పాటుచేయించారు. ఆ హడావుడి, అదంతా చూస్తుంటే, ఏర్పాట్లు ఎంత పకడ్బందీగా జరగబోతున్నాయోననిపించింది. కడకవి ఎట్లా గుర్తుకారిపోయిందీ తర్వాత చెప్పుకొందాం.

ప్రధాని శ్రీ మొరార్జీతో పాటు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి కూడా హెలికాప్టర్ దిగారు. ప్రతిపక్ష నాయకులు_ శ్రీ గౌతు లచ్చన్న, శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరాజు తదితరులు వాడా వారి వెంట వచ్చారు. మరచాము. మొరార్జి సుపుత్రుడు కాంతి దేశాయ్ కూడా దిగారు.

ప్రధాని హెలికాప్టర్ దిగగానే స్థానిక పరిచయాలు. అదొక గందరగోళం. శాసనసభ్యులు వగైరా ప్రజాప్రతినిధులను ప్రధానికి పరిచయం చేయడమనే కనీస మర్యాదను పాటించాలనే ఆలోచన జిల్లా అధికారులకు కలిగినట్లులేదు. హెలిపాడ్ వద్దకు పత్రికల వాళ్లేకాదు, ప్రజా ప్రతినిధులు సైతం రావడానికి లేదని నిషేధించారు. దానిమీదట శాసనసభ్యులు కోపోద్రిక్తులు కావడం, పోలీసు అధికారుల ద్వారా తమ నిరసన తెలియజేయడంతో, జిల్లా అధికారులు దిగివచ్చారు. తర్వాత

**★ ★ నెల్లూరులో ప్రధాని మొరార్జీ ★ ★**

ప్రతినిధులందరూ హెలికాప్టర్ వద్దచేరారు; శ్రీ జనార్దనరెడ్డి అందర్నీ ప్రధానికి పరిచయం చేశారు. ఈ లోగా శ్రీ టి. సి. కొండయ్య సందు చేసుకొని ప్రతిపక్షాల వార్ని కూడా పరిచయం చేశారు. ఈ తతంగం పూర్తయిన తర్వాత మొరార్జీ తదితరులు కార్లలో మహాత్మాగాంధీనగర్ వెళ్ళారు. మహాత్మాగాంధీనగర్ కంటే వెంగళరావునగర్ చూపించి వుంటే తుఫాను బీభత్సం బాగా అర్థమైవుండేది. కానీ అది మహాత్మాగాంధీనగర్, ఇది వెంగళరావునగర్_ అదీ కారణం! ఆ నగర్‌ను మొరార్జి కార్లో నుంచే చూచి, తిరిగి పోలీస్ గ్రౌండ్స్‌కు వచ్చి వేదిక ఎక్కారు. కనీసం చేయూతైనా లేకుండా నిటారుగా హుషారుగా వేదిక ఎక్కుతుంటే, ఆయన వయస్సు అంకె తిరగబడిందా అనిపించింది.

తొలుత శ్రీ జనార్దనరెడ్డి స్వాగతిస్తూ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తుఫాను నష్టాలను స్వయంగా చూసి, బాధితులను పరామర్శించడానికి ప్రధాని వచ్చారని; ఆయన మనపట్ల ఎంతో సానుభూతి వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి_ తుఫానుకు ముందే జాగ్రత్తపడి ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంవల్ల ప్రాణనష్టం తప్పించగలిగామని; తుఫాను వల్ల నష్టపడినవారిని అన్నివిధాలా ఆదుకోడానికి ప్రయత్నిస్తున్నామని. వెంటనే

—కొరవ 12 వ పేజీలో

## రామానాయుడు జయంతి

# పెద్ద పత్రికలు యాంత్రికమే-



రామానాయుడు జయంతి సభావేదిక: ఆర్. ఎల్. రెడ్డి, 'ఆంధ్రపత్రిక' రాధాకృష్ణ, ఉపన్యసిస్తున్న కె. ఎల్. నారాయణరావు.

# ప్రతిభ రాణించేది చిన్న పత్రికలలోనే!

ఈసారి 'జమీన్‌రైతు రామానాయుడు అవార్డు' గ్రహీతగా 'ఆంధ్రపత్రిక' సంపాదకుడు శ్రీ శివలెంక రాధాకృష్ణను ఎంపిక చేయడం, ఒక సంప్రదాయాన్ని గౌరవించడం. శ్రీ రాధాకృష్ణ 'ఆంధ్రపత్రిక' సంపాదకుడు మాత్రమేకాదు; వారసుడు కూడా. అవారసత్వం ఒకపత్రికకు, దాని ఆస్తిపాస్తులకు మాత్రమేకాదు; దెబ్బయ్యేళ్ళుగా వస్తున్న ఒకానొక సంప్రదాయానికి, ఒక వ్యవస్థకు. రాధాకృష్ణకు సన్మానమందిస్తుంటే, అదివ్యక్తిగతంగానో వృత్తిపరంగానో జరుగుతున్న సన్మానమనిపించలేదు. తెలుగు దిన పత్రికా రంగంలో [illegible] నాదుని నాగేశ్వరరావుగారికి అదొక నివాళిగా తోచింది.

8వేది టి. ప. హాల్లో జరిగిన రామానాయుడు జయంతిని శ్రీ రేబాల లక్ష్మీ నరసారెడ్డి అధ్యక్షించారు. 'జమీన్‌రైతు' స్థాపనాది విశేషాలనుగూర్చి న్యాయవాది శ్రీ కె. ఎల్. నారాయణరావు ప్రసంగించారు.

తొలుత జ. రై. సంపాదకుడు శ్రీ ఎవా. శ్రీరామమూర్తి స్వాగతిస్తూ, జమీందారీ రైతు ఉద్యమంలోను, స్వాతంత్ర్యోద్యమంలోను రామానాయుడు ఎన్నోకష్టాలు నెదుర్కొన్నా, పత్రికే ఆయనకు ప్రాణప్రదంగా ఉండేదని. దానికోసమే ఆయన [illegible]



రామానాయుడు అవార్డు అందుకున్న శ్రీ శివలెంక రాధాకృష్ణ.

రైలుకు పోవడం మానుకున్నారనిఅన్నారు,

ఆర్. ఎల్. రెడ్డిగారు. జమీన్‌రైతు నెల్లూరుజిల్లా జనజీవితంతో పెనవేసుకపోయిన పత్రిక అన్నారు. 'రామానాయుడుగారు నిర్భయంగా నిష్పక్షపాతంగా పత్రికను నిర్వహించారని, ఆరోజుల్లో బాలికా కనకమ్మ, ఆచార్య రంగా తదితరులు పత్రికను స్థాపించడంలోను, స్థిరపడేట్లు చేయడంలోను ఎంతగానో సహాయం, త్యాగం చేశారని అన్నారు. 'పత్రికా రచన కత్తిమీద సామువంటిది. ఒక మాట ఎక్కువరాసినా, ఒకమాట తక్కువరాసినా అసలు రాయకపోయినా ఇబ్బందే. పైగా [illegible] సహృదయంతో అర్థంచేసుకొని అభినందించే వాళ్లు లేకపోయారని ఆర్. ఎల్. రెడ్డి గారన్నమాట అక్షరాల నిజం.

తర్వాత శ్రీ కె. ఎల్. నారాయణరావు జమీన్‌రైతులో, రామానాయుడుగారితో తన యాభయ్యేళ్ల పరిచయాన్ని, ఆనాటి జ్ఞాపకాల్ని నెమరువేశారు. 1931లో వెంకటగిరిలోజరిగిన ప్రథమ రాష్ట్ర జమీందారీ రైతుమహాసభలకు ఊపిరి రామానాయుడు. రాజాల స్థావరంలోనే సభ జరపాలని ఆయన పట్టుదల. ఆ సభ జిల్లాలో జమీందారీ రైతు ఉద్యమానికి తొలిమెట్టు. అంతకుమునుపే 1930లో జమీందారీ

—కొరవ 10 వ పేజీలో

# నెల్లూరులో ప్రధాని మొరార్జీ

(1 వ పేజీ కొరవ)

కోట్లు. గుర్తులు, విద్యుత్తుం ఇవ్వాలని అన్నారు. అందుకు రు 1500 కంటే ఎక్కువ ఇవ్వాలని కొందరంటున్నారు. కానీ అంత కంటే అదనంగా ఇవ్వడం సాధ్యంకాదని వ్యవసాయమంత్రి చెప్పారు. అన్నారు చెన్నారెడ్డి. రాష్ట్రంలో 4 లక్షల ఇళ్ళు కట్టించి ఇవ్వాలనుకొంటున్నామని; అందుకు వంద కోట్లు ఖర్చవుతుందని; అందులో 50 కోట్లయినా కేంద్రప్రభుత్వం ఇవ్వాలని ఆయన ప్రధానిని కోరారు.

కేంద్ర ప్రధాని ప్రసంగం – కార్యక్రమంలో పేర్కొన్నట్లు కచ్చితంగా 15 నిముషాల్లోనే పూర్తయింది. ముందురోజు విజయవాడలో చెప్పిందే ఇక్కడా చెప్పారాయన. కేంద్రప్రభుత్వం తన శక్తిమేరకు చేయదగిన సహాయమంతా చేస్తుందని హామీ యిచ్చారు. 'ఈ విపత్తు దేశానికంతటికీ సంబంధించింది గనుక, ఈ సందర్భంలో ప్రజలకు సాయం చేయడం కేంద్ర ప్రభుత్వ విధి'- అన్నారాయన. అయితే ఈ నష్టాన్ని సంపూర్ణంగా పూరించడం అసాధ్యం; అది తలకుమించినపని కూడా. అయితే నిజంగా అవసరమైన వాళ్ళకు తప్పక సహాయంచేయాలి. అది జరిగింది; జరుగుతూంది కూడా: 1977 లోను, ఇప్పుడూ సంభవించిన ప్రకృతి వైపరీత్యాలవల్ల జననష్టం, పశునష్టం, ఆస్తినష్టం అపారంగా జరిగింది. పోయినసారి తుఫానులో నిరాశ్రయులైనవారికి కట్టించిఇచ్చిన ఇళ్ళు ఈ తుఫానుకు తట్టుకుని నిలబడగల్గాయి. ఈసారి తుఫాను గతపర్యాయం కంటే ఎక్కువ ప్రాంతాన్ని ముట్టడించింది. అయితే ముందు హెచ్చరికలవల్ల, జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అందువల్ల ప్రాణనష్టం తగ్గింది. కానీ ఇతర నష్టాలు చాలాఎక్కువగా జరిగాయి. తుఫానువల్ల నష్టపోయిన, నిరాశ్రయులైనవారికి తక్షణమే సహాయం అందజేస్తున్నారు. ఆ పని కేంద్రప్రభుత్వ సహాయంతో రాష్ట్రప్రభుత్వం చేస్తూంది. గతపర్యాయం తుఫాను బాధితులకు ఏ సహాయమైతే, ఎంత సహాయమైతే జరిగిందో, అది ఈ సారికూడా జరుగుతుందని హామీ యిస్తున్నాను. మునుపటి అనుభవాలవల్ల ఈసారి మనకు మేలు కల్గింది. అందువల్ల ఈసారి ఎవరికైతే సహాయం ఉద్దేశించామో, అది వారికే అందేటట్లు చూస్తున్నాము. అందులో రాష్ట్రప్రభుత్వం తన శాయశక్తులా కృషిచేస్తూంది. మీరందరూ ఈ కృషిలో సహకరిస్తారని, సహాయ పునరావాస కార్యక్రమాలు వీలైనంత త్వరలో పూర్తయ్యేట్లు చూస్తారని ఆశిస్తున్నాను.

—ఇదీ మొరార్జీగారి ఉపన్యాసపాఠం. ఈ ఉపన్యాసం మొదటివరసల్లో కూర్చున్న వి. ఐ. పి.లకు, పత్రికలవాళ్ళకు తప్ప, వెనక నిలబడ్డవారికి సరిగ్గా వినిపించకపోవడంతో, 'వినబడ్డంలేదో' అనేగోల జాస్తయింది. మైక్ ఏర్పాటు అంత బాగా లేదన్నమాట. నిజానికి అది తప్పు, ఏర్పాటు చేసినవారిదికూడా కాదట. ముందురోజు స్పీకర్లు ఎత్తులో అమర్చారట, బాగా వినిపించాయట. ఎవరో వచ్చి హెలికాప్టర్ దెబ్బకు నిలవలేవంటూ కిందికి దింపించారట. అంతటితో వాటికి కోపంవచ్చి మూతి బిగించుకున్నాయి!

మైక్‌ను గూర్చి ఇంతదూరం ఎందుకు చెప్పామంటే, జనతా నాయకులు టి. సి. కొండయ్య, వెంకయ్యనాయుడు, భక్తవత్సలరెడ్డి ఒక ప్రకటన చేశారు-మైకులు పనిచేయక పోవడం రాష్ట్ర ప్రభుత్వం కావాలని చేసిన పని అని! మరొక ఆరోపణ- ప్రధానికి తమ అభిప్రాయాలు చెప్పుకునే అవకాశం ప్రతిపక్షాలకు ఇవ్వలేదని. శ్రీ ఎస్. వి. కృష్ణారెడ్డి ఒక వినతిపత్రం టైప్ చేయించుకొని అందరికీ పంచిపెట్టడమే గాక, ప్రధానికి కూడా యిచ్చుకున్నారు. ఇక అవకాశం ఇవ్వకపోవడమేమిటి? ఇంకొక ఆరోపణ- తమను ప్రధానికి పరిచయం చెయ్యలేదట. శాసనసభ్యుల కంటే ముందు వీరి పరిచయమే జరిగింది- కొండయ్యగారి చొరవతో. మొగుడ్ని కొట్టి మొగసాల కెక్కడమంటే ఇటువంటి అసాయిత్యమేకాబోలు!

ఈ ఆరోపణలకేమొచ్చెగానీ, మొత్తంమ్మీద ప్రధాని మొరార్జీ మాట, పలుకు, అంతా హుందాగా, గంభీరంగా ఉన్నాయి. ఈ ప్రకృతి వైపరీత్యాన్ని ఒక జాతీయ విపత్తుగానే ఆయన చూశారు. ఆ దృష్టితోనే మాట్లాడారు. రాజకీయాలు వైషమ్యాలు ఆయన దృష్టిలోనే ఉన్నట్లు లేదు. అందువల్లనే, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అంతగా ప్రశంసించారు. ఆయన మాటలనే ఉటంకించాలంటే. "This time we are trying to see that the relief reaches to whom it is given and it is what the State Government is doing to the best of its capacity." అన్నారు. ప్రధాని అంతటివారే ప్రశంసించాడంటే, ఇక ఈ జనతా నాయకుల ఆందోళనకు ఆగానికి అర్థంఏముంది! అంతే కాదు, ఆయన మరొక సలహా కూడా ఇచ్చారు- I hope all of you will co-operate in this task" అని కూడా అన్నారు. ఈ సలహా జనతా నాయకులు వింటారా!

ఇదీ ముక్కాలు గంటలో ముగిసిన ప్రధాని కార్యక్రమం. ఆ ముక్కాలుగంట ముచ్చటకు ఖర్చు చేసింది ఎన్నివేలో ఊహిస్తే, ఈ దారిద్ర్యదేశంలో పోషకులు ఎన్ని పాదాలమీద నడుస్తున్నారో అర్థమవుతుంది.

*


జెంట్స్ కోరుకునే

జెంటిల్ షోరూమ్-

విమల్ సిల్క్ హౌస్

FAMOUS FOR

SUITINGS & SHIRTINGS

PHONE : 985

కాపువీధి - నెల్లూరు

అన్ని స్కూల్స్ మరియు కాన్వెంట్స్ యూనిఫారం వస్త్రములు మావద్ద లభించును.


నా బావమఱది

## శ్రీ జి. చంద్రశేఖరరాజు [చంద్రయ్య]

5-6-1979 న అనూహ్యమగు అపఘాతమునకు లోనైనాడు.

ఆ ఋతాత్మకు స్వస్తి కలుగుగాక!

### ఆత్మగతము

ప్రకృతికి తేట మనస్సులపై
మమకారము మెండు. పసితనాన్ని
నయితము గుర్తించక అట్టి మన
స్సుల ఆలింగనానికై అభిలషిస్తుంది....
చంద్రా! ఆ మమకారమే ఆ అభి
లాషయే నా పాలిట
అభిశోచనమైంది - నీకూ నాకూ
వయసు తరింపలేని
వారధైంది.



### అనుస్మరణ

సహృదయుడు, స్నేహశీలి,
మా రాజా ట్యుటోరియల్ కాలేజి నిర్వాహకుడు
శ్రీ జి. చంద్రశేఖరరాజు
ప్రమాదవశాత్తు 5-6-79 న అకాల మరణానికి
గురైనాడు, వారి ఆత్మకు శాంతి కలుగుగాక!
వారి కుటుంబ సభ్యులకు మనో నిబ్బరము
కలుగుగాక!

దుఃఖాక్రాంతులతో—

friends & colleagues

ఏ అపరక్రియలు నాకీ లోటు పూరింపగలవు?

నీ బావ- శంకరరాజు [రాజు ట్యుటోరియల్స్]

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)